


# ఢిల్లీలో కర్ణాటక ఎస్సీఎస్టీ ఐఎఎస్ పరీక్షార్థికులకు కొత్త హాస్టల్ భవనం - సిద్దరామయ్య

బెంగళూరు,జూలై5,ప్రభాతవార్త ప్రతినిధి



బెంగళూరులో ఎస్సీఎస్టీశాఖ అధికారుల సమావేశంలో సిఎం సిద్దరామయ్య

కర్ణాటకలోని ఎస్సీ ఎస్టీ దళిత వర్గాల విద్యార్థులు ఉన్నత చదువులు పూర్తిచేసి ఐ ఎ ఎస్ , ఐ పి ఎ స్ పరీక్షలను రాసేందుకు ఢిల్లీలో ట్యూటోరియల్ క్లాసులకు హాజర య్యేందుకు కర్ణాటక ప్రభుత్వం ఢిల్లీలో ఐఎఎస్ కోచింగ్‌సెంటర్ భవనాన్ని కొత్త హాస్టల్ ను నిర్మించనుందని సిఎం సిద్దరామయ్య చెప్పారు.ఢిల్లీలో ఐఎఎస్ కోచింగ్ తీసుకునే దళిత విద్యార్థులకు నెలకు 15వేల రూపాయల ఉపకార వేతనం అందచేస్తామని చెప్పారు.ఆయన శుక్రవారం బెంగళూరులో ఎస్సీ ఎస్టీ టిఎస్పీ పరిషత్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.అక్షరజ్ఞానం దళితవర్గాల పిల్లలకు అందించాలనే సదుద్దేశంతో సర్కారు వేలకోట్ల రూపాయలను ఏటా వారికోసం ఖర్చు చేస్తోంది.ఉన్నత ఉద్యోగాల్లో దళితుల పిల్లలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పలుచోట్ల గురుకుల పాఠశాలలను తెరిచిందని చెప్పారు.ఢిల్లీలో ఐఎఎస్ ఐపీఎస్ కోచింగ్ సెంటర్‌ను దళిత విద్యార్థుల కోసం తెరుస్తామని చెప్పారు.అక్కడ నూతనభవనాన్ని నిర్మించేందుకు సర్కారు ఏర్పాట్లు చేయనుంది.కర్ణాటకలో దళితుల సంక్షేమం కోసం ఈఏడాది 16వేలకోట్ల రూపాయలను వ్యయం చేస్తామని తెలిపారు.దళితుల కోసం కేటాయించిన నిధులు తప్పనిసరిగా వ్యయం చేయాలి,ఈనిధులను మిగలబెట్టకుండా సద్వినియోగం చేయాలని కోరారు.కర్ణాటకలోని అన్ని తాలూకాల్లో ఫిర్కాస్థాయిలో మొరార్జీదేశాయ్ వసతి పాఠశాలలను తెరవాలని అధికారులను ఆదేశించారు.ఫిర్కాల్లో తెరిచే మొరార్జీ పాఠశాలల్లో స్థానిక విద్యార్థులకు 75శాతం సీట్లు బయట ప్రాంతాలవారికి 25శాతం సీట్లు కేటాయించాలని కోరారు.ఆ తరువాత సిఎం బెంగళూరు చామరాజపేటలోని మొరార్జీ వసతిపాఠశాల హాస్టల్‌ను పరిశీలించి దళిత విద్యార్థినులతో సంవాదం జరిపారు.అక్కడ విద్యార్థినులకు సిద్దరామయ్య టీచర్ రూపం ధరించి క్లాసు తీసుకున్నారు.సంధి, భాగాహారాలు హెచ్చవేతలు గురించి సవివరంగా వివరించారు.సిఎం వెంట చామరాజపేట ఎంఎల్ఏ మంత్రి జమీర్ అహమద్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కుర్చీపై కన్నేసిన వ్యక్తి సిఎం ముడా అక్రమాలను బయటపెట్టాడు

- కేంద్ర మంత్రి కుమారస్వామి ఆరోపణలు

మైసూరు,జూలై5 ,ప్రభాతవార్త ప్రతినిధి



చాముండేశ్వరీ దేవిను దర్శించుకుని పూజలు చేసిన కేంద్ర మంత్రి కుమారస్వామి

కర్ణాటక ముఖ్యమంత్రి పీఠంపై కన్నేసిన వ్యక్తి సిద్దరామయ్య ముడా నివేశనాల అక్రమ పంపిణీల ఉదంతాన్ని బయటకు లాగారని కేంద్ర ఉక్కుభారీ పరిశ్రమలశాఖ మంత్రి హెచ్.డి.కుమార స్వామి ఆరోపించారు. ఆయన శుక్రవారం మండ్య జిల్లా పర్యటనకు వెళ్లే ముందు మైసూరులోని చాముండిగుట్ట వద్ద నాడదేవత చాముండేశ్వరీ దేవీకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి ఆ తరువాత మిడియాతో మాట్లాడారు.ఇన్నాళ్లు వెలుగుచూడని ముడా అక్రమ నివేశనాల కేటాయింపులు ఇపుడు బయటపడటం వెనుక ఒక ప్రముఖ రాజకీయ నాయకుడి హస్తం ఉందని ఆరోపించారు.కర్ణాటకలో భావి ముఖ్యమంత్రి అని ప్రచారం చేసుకుంటూ సిఎం కుర్చీపై టవల్ వేసి రిజర్వు చేసుకున్న కాంగ్రెస్ నాయకుడే సిఎం నివేశనాల వ్యవహారాన్ని బయటకు లాగారని పరోక్షంగా ఉప ముఖ్యమంత్రి డికె.శివకుమార్ పేరును ఆరోపించారు.గతంలో ఈ మహానుభావుడు సీడిల ఫ్యాక్టరీ ఒపెన్‌చేసి పలువురుని బెదించాడు.ఇపుడు మైసూరు నగరాభివృద్ధి ప్రాధికార సిఎం భూముల కేటాయింపు కేసును బయటపెట్టి సిద్దరామయ్యను ఇరుకున పెట్టారని ఆరోపించారు.మండ్య జిల్లాలో ఇవాళ నేను నిర్వహించ తలపెట్టిన జనతాదర్శన్‌ను అడ్డుకునేందుకు సర్కారు ఉన్నతస్థాయిలో సమావేశం జరిపింది.జనతాదర్శన్‌లో అధికారులు ఎవ్వరూ పాల్గొనరాదని ఆదేశించింది.జనతాదర్శన్‌లో పాల్గొనే ప్రజలను అడ్డుకునే ధైర్యం లేకనే సర్కారు దొడ్డిదోవన తన అధికారులను నియంత్రించిందని ఆరోపించారు.

# కర్ణాటకలో 21మంది ఐఎఎస్ అధికారులు బదిలీలు

బెంగళూరు,జూలై 5,ప్రభాతవార్త ప్రతినిది

కర్ణాటక ప్రభుత్వం శుక్రవారం వివిధజిల్లాలకు కొత్త కలెక్టర్లును ఇతర ఐఎఎస్ ఉన్నతాధికారులను బదిలీ చేసింది.ఈమేరకు బెంగళూరులోని డిపిఎఆర్ విభాగం ఐఎఎస్ అధికారుల జబితాలను విడుదల చేసింది.బెంగళూరు జలమండలి చైర్మన్ రామ్‌ప్రసాత్ మనోహర్‌ను మైసూరు జిల్లాధికారిగా బదిలీచేసింది.నీతీష్ పాటిల్‌ను బెళగావి డిసి స్థానం నుంచి బెంగళూరు చిన్నతరహాపరిశ్రమలశాఖ డైరెక్టర్‌గాను,అరుంధతీ చంద్రశేఖర్‌ను పంచాయత్‌రాజ్ కమిషనర్‌గా నియమించింది.కె.జ్యోతిను బెంగళూరు లోని టెక్స్‌టైల్స్ శాఖ కమిషనర్‌గాను,సి.ఎన్.శ్రీధర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్‌గాను,చంద్రశేఖర నాయకను వాణిజ్యపన్నులశాఖ కమిషనర్‌గాను, విజయమహంతేశ ద్యామణ్ణనవరు ను హావేరి జిల్లాధికారిగాను,గోవిందరెడ్డిని గదగజిల్లా జిల్లాధికారిగా,రఘునందన్ మూర్తిని బెంగళూరులోని రాష్ట్రఖజాన కమిషనర్‌గా,గంగాధరస్వామిని దావణగెరె జిల్లాధికారిగా నియమిస్తూ బదిలీలు చేసింది.జి.లక్ష్మీకాంతరెడ్డిని మైసూరు జిల్లా జిల్లాధికారిగా, కె.నితీష్‌ను రాయచూరు జిల్లాధికారిగా మహమద్ రోషన్‌ను బెళగావి జిల్లాధికారిగా,శిల్పాశర్మను బీదర్ జిల్లాధికారిగా డాక్టర్ దిలీష్ ససిను బెంగళూరులోని ఇ గవర్నెన్స్ సిఇవోగాను,లోఖండె స్నేహల్ సుధాకర్‌ను బెంగళూరులోని కర్ణాటక విద్యుత్ కార్ఖానా ఎండిగా నియమించింది. శ్రీరూపాను బెంగళూరులోని సిల్క్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్‌గాను, జి.మాధవవిఠల్‌రావును బెంగళూరులోని పునర్వసతి రీసెటిల్‌మెంట్ విభాగం జనరల్ మేనేజర్‌గా,ఎన్.హేమంత్‌ను శివమొగ్గ జిల్లా జిల్లాధికారిగా, ఎన్ఎం.ఆలీ అక్రం పాషాను విజయనగరజిల్లా జిల్లా పంచాయతీ సిఇవోగా నియమించి బదిలీ చేసింది.

# వరకట్నం వేధింపులు మహిళా టెక్కీ ఆత్మహత్య

బెంగళూరు,జూలై 5,ప్రభాతవార్త ప్రతినిధి

వరకట్నం వేధింపులకు ఒక మహిళా టెక్కీ బలైంది.బెంగళూరు గంగమ్మగుడి ప్రాంతంలో ఒక ఇంట్లో ఉంటున్న టెక్కీ పూజా (22)కు ఏడాది కిందట వివాహం అయ్యింది.పెళ్లి జరిగిన నాటి నుంచి అత్తింటి వాళ్లు కట్నం కోసం డిమాండు చేస్తూ మానసికంగా వేధించటంతో సదరు టెక్కీ శుక్రవారం వేకువజామున తన గదిలో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది.గంగమ్మగుడి పోలీసులు కేసు నమోదు చేసుకుని స్థలానికి హాజరై పరిశీలించారు.సదరు యువతి నగరంలో ఒక పేరుమోసిన సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఐటీ ఇంజనీరుగా పనిచేస్తుంది.

# కుమారస్వామి మతిస్తిమితం కోల్పోయి నాపై నిందలు వేస్తున్నారు : డికె.శివకుమార్

బెంగళూరు,జూలై 5,ప్రభాతవార్త ప్రతినిధి



బెంగళూరులో మీడియాతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి డికె.శివకుమార్.

కేంద్రమంత్రి కుమారస్వామి కర్ణాటకలో జెడిఎస్ ఓటమిని జీర్ణించుకోలేక నాపై అనవసరమైన నిందలు వేస్తూ మతిస్తిమితం కోల్పోయారని ఉప ముఖ్యమంత్రి డి కె. శివకుమార్ చెప్పారు. ఆయన శుక్రవారం బెంగళూరులో మీడియాతో మాట్లాడారు.మైసూరు ముడా నివేశనాల కేసును నేనే బయటకు లాగించి సిఎంపై బురదచల్లించానని కుమారస్వామి చేసిన ఆరోపణలకు శివకుమార్ ఘాటుగా స్పందించారు. కుమారస్వామి కర్ణాటక సర్కారులో సిఎం డిసిఎంల మైత్రీని చూసి ఓర్వలేక అనవసరమైన వివాదాల్లోకి నాపేరును ఇరికిస్తున్నారని ఆరోపించారు. కుమారస్వామి మతి స్తిమితం కోల్పోయారు.ఆయన వెంటనే మంచి వైద్యుడికి చూపించుకుని బాగుపడాలని సలహా ఇచ్చారు.కేంద్రమంత్రిగా మండ్యలో పర్యటించే కుమారస్వామికి అక్కడి అధికారులు ఎంపీకు ఎలాంటి ప్రోటోకాల్ ప్రకారం గౌరవమర్యాదలు ఇవ్వాలో వాటిని పాటించారని చెప్పారు.కుమారస్వామి కర్ణాటక సర్కారులోని మంత్రి కాదు.ఆయన ఎంపీగా జనతాదర్శన్ నిర్వహించుకుంటే ఆయన పర్సనల్ వ్యవహారం.దీంట్లో సర్కారు అధికారుల పాత్ర ఏదీ ఉండదని స్పష్టం చేశారు. కుమారస్వామ మండ్య జరిపిన జనతాదర్శన్‌ను అడ్డుకునేందుకు నేను ఏమీ అడ్డంకులు కలిగించలేదని శివకుమార్ స్పష్టం చేశారు.

# రాయచూరు జిల్లాలో భక్తుల వేషంలో వచ్చిన ఇద్దరు దుండగులు : 40లక్షలు లూటీ

రాయచూరు,(లింగసూగూరు),జూలై5,ప్రభాతవార్త ప్రతినిధి



రాయచూరు జిల్లా లింగసూగూరు తాలూకాలోని వీరశైవమఠంలో నగదు దోపిడి పోలీసులు పరిశీలన దృశ్యం.

రాయచూరు జిల్లా లింగసూగూరు తాలూకా లింగసూగూరు పట్టణం లోని ఇళకల్ విజయ మహంతేశ్వర మఠంలో శుక్రవారంవేకువ జామున ఇద్దరు దుండగులు భక్తుల వేషాలతో జొరబడి అక్కడి మఠం స్వామిజీను కత్తులతో బెదిరించి 20లక్షల రూపాయలు నగదు,మరో 20లక్షల రూపాయల విలువైన ఆభరణాలు దోచుకుని పరారయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు విజయ మహంతేశ్వర మఠం అధిపతి సిద్దలింగస్వామిని బెదిరించిన ఇద్దరు దుండగులు స్వామీజీను కత్తులు రివాల్వర్‌తో బెదిరించి నగదు దోచుకుని పరారయ్యారు.ఇటీవల రాయచూరు జిల్లాలోని పలు తాలూకాల్లో పొరుగు రాష్ట్రానికి చెందిన దోపిడీ ముఠాలు రకరకాల వేషాలతో వ్యాపారులను ఉద్యోగుల నివాసాలపై దాడులుచేసి అంగళ్లు ఇళ్లు దోచుకుని పరారవుతున్న ఉదంతాలు పెరుగుతున్నాయి.పోలీసులు కఠినచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.నగదు దోపిడీ జరిగిన స్థలానికి లింగసూగూరు పోలీసులు హాజరై పరిశీలించారు.

# మైసూరులో లంచాలు తీసుకున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ సస్పెండ్

మైసూరు,జూలై 5,ప్రభాతవార్త ప్రతినిధి

మైసూరు పట్టణంలో శుక్రవారం వేకువజామున ట్రాఫిక్ పోలీసులు జరిపిన వాహనాల సోదాల్లో ఒక యువకుడు తాగి మోటార్‌సైకిల్‌ను నడిపటాన్ని అడ్డుకున్న నరసింహ ట్రాఫిక్ విభాగం కానిస్టేబుల్ సోమశేఖర్ సదరు మోటారుసైకిలిస్టుపై కేసు నమోదు చేయకుండా ఉండాలంటే 5వేల రూపాయలను తనకు ఇవ్వాలని డిమాండ్ చేసి బలవంతంగా యువకుడినుంచి 1500రూపాయలను ఫోన్‌పే ద్వారా తన ఖాతాకు బదిలీ చేసుకోవటంతో అధికారులు గమనించి సదరు ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు.ఈమేరకు నరసింహరాజ విభాగం పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది.

# బెంగళూరు నగరంలో బైక్‌ట్యాక్సీలను అదుపులో తీసుకుంటున్న ఆర్టీవో అధికారులు

బెంగళూరు,జూలై5,ప్రభాతవార్త ప్రతినిధి

బెంగళూరు నగరంలో ఆటోరిక్షాలకు పోటీగా సేవలందిస్తున్న ర్యాపిడో బైక్‌ట్యాక్సీలను శుక్రవారం నుంచి నిలుపుదల చేసేందుకు ఆర్టీవో అధికారులు కార్యాచరణ చేపట్టారు. నగరంలోని యశవంతపుర ప్రాంతంలో శుక్రవారం ఉదయం రోడ్లపైకి వచ్చిన ఆర్టీవో అధికారులు పర్మిట్ లేకుండా సంచరిస్తున్న ర్యాపిడో ఆటోబైక్‌ట్యాక్సిలను అదుపులోనికి తీసుకున్నారు.నగరంలోని వివిధ ఆర్టీవో కార్యాలయాల పరిధిలో బైక్‌ట్యాక్సీలను నియంత్రిస్తామని ఆటోరిక్షా సంఘాలకు అధికారులు రాతపూర్వకంగా హామి ఇవ్వటంతో ఇవాళ నేరుగా కార్యాచరణకు దిగి ప్రవేట్ వాహనాలను స్వాధీనం చేసుకుంటున్నారు. పలుచోట్ల ర్యాపిడో సిబ్బందికి అధికారులకు వాగ్వివాదం జరిగింది.బెంగళూరులో ర్యాపిడో బైక్ ట్యాక్సీలను నిలిపివేయాలని అధికారులు ఆదేశించటంతో తాము కార్యాచరణకు దిగినట్లు ఆర్టీవో సిబ్బంది చెప్పారు.

# చెన్నపట్టణ ఎన్డీయే అభ్యర్థిగా సి.పి.యోగేశ్వర్

చెన్నపట్టణ (రామనగరజిల్లా),జూలై 5,ప్రభాతవార్త ప్రతినిధి

రామనగర జిల్లా చెన్నపట్టణ విధానసభ ఉప ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థిగా తాను పోటీ చేస్తానని బిజెపి ఎంఎల్సీ సి.పి.యోగేశ్వర్ ప్రకటించుకున్నారు.ఆయన శుక్రవారం చెన్నపట్టణలో విలేకరులతో మాట్లాడారు.ఈ సీటుకు ప్రాతినిధ్యం వహించిన కుమారస్వామి పొరుగు మండ్య లోక్‌సభకు ఎంపీగా ఎన్నిక కావటంతో మొదట అనుకున్న ఒప్పందం ప్రకారం చెన్నపట్టణ సీటును బిజె పికు వదిలిపెట్టాలని కోరినట్లు ఈమేరకు కుమారస్వామి కూడా అంగీకరించినట్లు చెప్పారు.మరో రెండురోజుల్లో బిజెపి అధికృతంగా చెన్నపట్టణ ఉప ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థిపేరు కరారు చేస్తుందని చెప్పారు.చెన్నపట్టణ ఉప ఎన్నికలు కుమారస్వామి సారధ్యంలో జరిగితే బాగుంటుందని చెప్పారు.తాను ఇటీవల ఢిల్లీలో కుమారస్వామిని భేటిచేసి చెన్నపట్టణకు జెడిఎస్ నుంచి ఎవరైనా పోటీ చేసేవారు ఉన్నారా అని అడిగినట్లు ఈసారి బిజెపినే అక్కడనుంచి పోటీచేయాలని కుమారస్వామి కోరారని చెప్పారు.

# మంగళూరులో నేత్రావతి నదిలో చేపలు పట్టేందుకు వెళ్లినవ్యక్తి నీటమునిగి మృతి

మంగళూరు,జూలై5,ప్రభాతవార్త ప్రతినిధి

మంగళూరు నగరం బయట ఉన్న నేత్రావతి నదిలో శుక్రవారం ఉదయం స్నేహితులతో కలసి చేపలు పట్టేందుకు వెళ్లిన ఒక వ్యక్తి నదినీటిలో మునిగి మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు మైకేల్(52) అనే వ్యక్తి స్నేహితులతో కలసి చేపలు పట్టేందుకు నేత్రావతి నది ఒడ్డున వేచిఉండగా నీటి ప్రవాహానికి కాలు జారి నదిలో పడి కొట్టుకుపోయాడు.పోలీసులు జాలర్లను రప్పించి మైకేల్ మృతదేహం కోసం గాలిస్తున్నారు.

# బెళగావి జిల్లాలో ముఖాముఖి ఢీకొన్న రెండు మోటారుసైకిళ్లు :ఒకరు మృతి

బెళగావి,జూలై 5,ప్రభాతవార్త ప్రతినిధి

బెళగావి జిల్లా అథణి తాలూకా సవది పట్టణంలో శుక్రవారం వేకువజామున సంభవించిన రోడ్డు ప్రమాదంలో రెండు మోటారుసైకిళ్లు ఎదురుబొదురుగా ఢీకొట్టడంతో ఒకరు అక్కడికక్కడె మృతి చెందారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు మోటారుసైకిళ్ల యాక్సిడెంటులో నింగప్ప మృతి చెందాడు.

# కోలారు జిల్లా పాల సహకారసంఘం పాలధర తగ్గింపు నేటినుంచి అమల్లోకి



కోలారు పాలసహకార సొసైటీ భవనం.

కోలారు,జూలై 5,ప్రభాతవార్త ప్రతినిధి

కోలారులోని కోచిముల్ పాల సహకార సమాఖ్య కోలారు చిక్కబళ్లాపుర జిల్లాలో నిత్యం పాలరైతుల నుంచి సేకరించే పాలపై లీటర్ సేకరణ ధరలను రెండురూపాయలకు తగ్గించింది.ఇప్పటివరకు ఈరెండు జిల్లాల్లో లీటరుపాలు డిపోల్లో పోస్తే లీటరు 33.40రూపాయలు ఇస్తుండగా హఠాత్తుగా దరలు తగ్గించటంతో లీటరు ఇకపై 31.40రూపాయలుగా అమలుకానుంది.జిల్లాలో పెద్దఎత్తున పాల డిపోల్లోకి వస్తున్న పాలను సేకరించి రైతులకు సకాలంలో పాలసొమ్మును జమ చేసేందుకు వీలుగా జిల్లా పాలరైతుల సహకారసొసైటి కోచిముల్ పాల సేకరణ ధరలను తగ్గించిందని అధికారులు చెప్పారు.సవరించిన ధరలు శనివారం నుంచి అమల్లోకి వస్తాయని చెప్పారు. కోలారు చిక్కబళ్లాపుర జిల్లాల్లో నిత్యం పదిలక్షల లీటర్లకు పైగా పాలు సేకరిస్తున్నారు.

# రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలకు అభ్యర్థుల ఎంపిక

బుక్కపట్నం జులై 05 ప్రభాతవార్త



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

ఉమ్మడి అనంతపురం జిల్లాల నుండి రాష్ట్ర స్థాయి లో జరిగే షూటింగ్ బాల్ పోటీలకు ఎంపిక ప్రక్రియను నిర్వహించారు.శుక్రవారం బుక్కపట్నం బాలుర ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హెచ్ఎం జగదీష్,డిగ్రి కళాశాల ప్రిన్సిపల్ ముఖ్యఅతిదిగా హాజరైయ్యారు.ఈ పోటీలలో ఎంపికైన అభ్యర్థులు ఆగస్టు నెలలో గుంటూరులో జరగబోయే 43 వ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ టోర్నమెంట్‌లో పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరి మనోహర్,పూల ప్రసాద్,నాగరాజు,ఉషారాణి, జయప్రసాద్,రేఖ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అతిసార నియంత్రణ పట్ల ప్రజలకు అవగాహన

పుట్టపర్తి రూరల్ జులై 05 ప్రభాతవార్త



పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ నివేదిత

సీజనల్ వ్యాదులు అతిసార నియంత్రణ భాగంగా శుక్రవారం ప్రశాంతిగ్రామ్‌లో ప్రజలకు అవగాహన కార్యక్రమం ఎస్‌కే ప్రొగ్రాం అధికారి నివేదిత ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంను పరిశీలించి పిల్లల ఆరోగ్య విషయాలను విచారించి పిల్లలను గర్బవతులకు అందించు పౌష్టికాహారం గురించి విచారించి పరిసరాలు శుభ్రముగా ఉంచుకోవాలని అతిసార నియంత్రణపై ప్రజలకు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.5సంవత్సరాలలోపు పిల్లలలో అతిసార వ్యాధి లక్షణాలు చికిత్స గురించి వివరించారు.ఓఆర్ఎస్ జింక్ మాత్రల ప్రాముఖ్యత వినియోగం గురించి అతిసార నివారణ కార్యక్రమంలో భాగంగా చేతుల శుభ్రత,పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత సురక్షితమైన త్రాగునీరు.యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు,ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని పోషక ఆహారం తీసుకొని ఆరోగ్య వంతమైన జీవనం గడపాలని కోరారు.ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్,ఆరోగ్య కార్యకర్త అమృత ఆశ కార్యకర్త అనిత అంగన్వాడీ టిచర్ నర్మద పాల్గొన్నారు.

# అభ్యర్థులను గెలిపించుకోవడం కాదు వారితో పనులు చేయించుకోవడం కష్టం

పుట్టపర్తి రూరల్ జులై 05 ప్రభాతవార్త



సమావేశమైన ఉమ్మడి కూటమి నాయకులు.

సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టి ప్రచారం నిర్వహించి గెలిపించుకోవడం సులువేనని గెలిచిన తర్వాత ఆ వ్యక్తితో పనులు చేయించుకోవడం చాలా కష్టమని జనసేన పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ పేర్కొన్నారు.శుక్రవారం ఆయన పుట్టపర్తి సూపర్‌ఆసుపత్రి సమీపంలో కూటమి నాయకులు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేశారు.ఈ కార్యక్రమం యువ నాయకులు మారుతి రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా పత్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జనసైనికుల ప్రోక్బలంతో ఎన్నోసిట్లు గెలుపొందాయని ఇందులో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గంలో సైతం పల్లె సింధూరరెడ్డి గెలుపునకు పార్టీ నాయకులు ఆహర్నిశలు కష్టపడ్డారని తెలిపారు.పుట్టపర్తి అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే సమన్వయంతో జనసేన బిజెపి టిడిపి అభ్యర్థులతో సమన్వయ కమీటి ఏర్పాటు చేసి దాని ద్వారా సమస్యలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వాటిని ముఖ్యమంత్రి,ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు ముమ్మనేని వెంకటరాముడు,గోపాల్‌నాయక్,బిజెపి నాయకులు హనుమంతరెడ్డి,శేషాద్రి నాయుడు,బాలగంగాధర్,నరసింహులు,నాగేంద్ర,జనసేన నాయకులు జయరాం ఈశ్వర్,నాగేంద్ర శ్యాంసుందర్ దేవేంద్ర నాయక్ రమేష్ నాయక్ లను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు

పుట్టపర్తి రూరల్ జులై 05 ప్రభాతవార్త

సీజనల్ వ్యాధుల పట్ల మున్సిపల్ సిబ్బందికి వైద్య సిబ్బందికి అవగాహన సదుస్సు నిర్వహించారు.శుక్రవారం మున్సిపాలిటి కార్యాలయంలో డిపిఎంఓ డాక్టర్ కుళ్లాయప్ప నాయక్ మున్సిపల్ కమీషన్ అంజయ్య ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న వాతావరన కారణాలవల్ల మీరు కలుషితం అవుతున్నాయని ఎక్కువ రొజులు నిలువ ఉండటం వల్ల పలు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.ఇంటి పరిసరాలను వీధులని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అందుకు మున్సిపల్ కార్మికులు వైద్య సిబ్బంది అవగాహన కలిగి ఉండటం వల్ల ప్రజలకు పరిశుభ్రత గురించి తెలుస్తుందని ప్రజలు రొగాల బారిన పడకుండా పరిశుభ్రత పాటిస్తూ ఇతరులకు కూడా అవగాహన కల్పించాలన్నారు.ప్రధానంగా నీటి నిల్వలు ఉండటం వల్ల దోమలు ఉత్తత్తి అవుతాయన్నారు.తద్వారా విష జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు.ప్రజలందరూ సహకరిస్తే సమాజం ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉందన్నారు.అంతకు మునుపు మున్సిపల్ కార్యలయం నుండి బస్టాండ్ మరకు ర్యాలీ నిర్వహించారు.పరిశుభ్రత పాటించాలని తెలియజేస్తూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఫుడ్ ఇన్పెక్టర్ రామచంద్ర సానిటరీ ఇన్స్‌క్టర్ సోమశేఖర్,ఆరోగ్య సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఉత్తర్వుల మేరకు ఇల్ల నిర్మాణాలు చేపట్టాలి,

గోరంట్ల జులై 05 ప్రభాతవార్త



తహసిల్ధార్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

హైకోర్టు ఉత్తర్వులు అమలుపరచి గోరంట్ల మండల పరిధిలోని పాలసముద్రం గ్రామంలోని నిరుపేదలు నిర్మంచుకుంటున్న ఇళ్ల నిర్మాణ పనులను అడ్డుకోవడం మూనుకోవాలని ఇళ్ళ స్థలాల పోరాట కమీటి నాయకులు స్వర్ణలత అంజలి శుక్రవారం గోరంట్ల తహసిల్ధార్ అక్బర్ భాషాకు వినతిపత్రం అందజేశారు.వీరికి మద్దతుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పాలసముద్రం పంచాయతీ పరిధిలోని నిరుపేదలకు ఒక గృహం మంజూరు చేయలేదని ప్రభుత్వం నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఫలితం లేకపాయిందని తప్పని పరిస్థితులలో హైకోర్టు ద్వారా న్యాయం కోసం ఆశ్రయించామని అందుకు మాకు హైకోర్టు నుండి ఆదేశాలు అందాయని కావున హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలని నిర్మాణంలో ఉన్న పనులకు అడ్డు తగలకుండా చూడాలని కోరారు.ఆ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పిరంగి ప్రవీణ్ పెద్దన్న జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ కమిటీ సభ్యులు వెంకటరాముడు నార్సింపల్లి ఆంజనేయులు ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు వెంకటలక్ష్మి, అచ్చమ్మ,నంజుడప్ప,లోకేష్,లక్ష్మిదేవి,రామలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణకు ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.

గోరంట్ల జులై 05 ప్రభాతవార్త



తహసిల్దార్ కు వినతిపద్రం ఇస్తున్న నిర్వాసితులు,

మండల పరిధిలోని బూదిలి గ్రామంలో మదనపల్లి - కోడూరు(342) హైవే రోడ్డు విస్తరణ పనుల కోసం ఎన్నో ఏళ్లనుండి వాటికను ఉంటున్న ఇండ్లతోపాటు మా పూర్వికుల స్మశాన వాటికను కూడా స్వాధీనం చేసుకున్నారని అయిన అధికారులు ఇచ్చిన హామీ మేరకు ఇండ్ల స్థలాలు చూపలేదని స్మశాన వాటికకు స్థలం చూపలేదని కనీసం ఇండ్లకు భూ నష్ట పరిహారం కూడా చాలా మందికి రావడం లేదని తహసిల్ధార్ అక్బర్ భాషాకు బూదిలీ గ్రామంలోని ప్రజలు వినతి పత్రం అందజేశారు.గ్రామంలోని హరిజన వాడతో పాటు రోడ్డు ప్రక్కన 46 కుటుంబాలు ఇండ్లు కట్టుకుని కాపురాలు ఉన్నారని అయితే రోడ్డు విస్తరణ పనుల కోసం ఇల్లుపోతే స్వయానా జిల్లా అధికారులే వచ్చి తప్పనిసరిగా ప్రభుత్వం భూమిలో ఇళ్ల పట్టాలతో పాటు పక్కా గృహాలు మంజురూ చేయడం జరుగుతుందని స్మశాన వాటికకు మరొచోట స్థలం చూపుతామని హామీ ఇచ్చి రోడ్డు పనులు జరుగుతున్న తమకున్యాయం చేయలేదన్నారు.ఆదేవిదంగా 10 రోజులలోపు మేము కాపురాలు ఉన్న ఇళ్లను కూడా ఖాళీ చేయాలని రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్న అధికారులు చెబుతున్నారని ఒక్కసారిగా మేము ఇండ్లు వదిలి ఎక్కడికి వెళ్లాలని ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో తహసిల్దార్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లడం జరుగుతుందని అయితే నష్టపరిహారం తీసుకున్న వారు తప్పనిసరిగా రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలని మిగిలిన వారికి కూడా త్వరగా భూ నష్ట పరిహారం మందేందకు చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో బూదిలి గ్రామానికి చెందిన రామచంద్ర నరసిహులు,మారెన్న, గంగాద్రి,రంగయ్య, కిష్ట,వెంకటేష్,కమల్‌భాషా,తదితరులు పాల్గొన్నారు.

# అతిసార వ్యాధులపై అవగాహన ప్రచార కార్యక్రమం

గోరంట్ల జులై 05 ప్రభాతవార్త

అతిసార డయేరియా తదితర సీజనల్ వ్యాధల పట్ల పట్టణంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వాంతులు మరియు కదలికలు,సురక్షితమైన తాగునీరు సీజనబుల్ వ్యాధులు ఓఆర్ఎస్ తయారీ మరియు ఉపమోగాలు మరియు జింక్ మాత్రలు కూడా తీసుకోవాలన్నారు.చేతులు కడుక్కోవడం పారిశుద్యం పల్లిలకు తల్లిపాలు,సురక్షితమైన పంపు నీటిని త్రాగాలన్నారు.జింక్ ఫుడ్స్ రోడ్ ఫుడ్స్ మానుకోవాలన్నారు.నిల్వ ఆహారాలు తినవద్దనీ కోరారు.ఈ కార్యక్రమంలో టిడి రమణ,ఆరోగ్య విస్తరణ,అధికారి డా బి వాసు వైద్య అధికారి బి భాగ్యలక్ష్మి పిహెచ్ఎన్ గాయత్రి మరియు ఎంఎల్‌హెచ్‌పి ఏ అనత,సి విజయ్‌భాస్కర్ ఎంఫొ ఆశ సువర్ణ,సుజాత,శాంతమ్మ, వరలక్ష్మి,నాగమణి, సభరి,మరియు,104 సిబ్బంది జన రామమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# హిజ్రాల మధ్య ఆధిపత్య పోరు

- రాడ్లు,కత్తులతో పరస్పర దాడులు,

పుట్టపర్తి రూరల్ జులై 05 ప్రభాతవార్త



ఘటనా స్థలంలో విచారిస్తున్న పోలీసులు

హిజ్రాల మధ్య ఆధిపత్య పోరుతో పరస్పరం రాడ్లు కత్తులతో దాడి చేసుకున్న ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి కాలనీలో పల్లవీ అనే హిజ్రా పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా ఈ ఘటన జరిగింది.పులివెందుల, ధర్మవరం,నెల్లూరు,తదితర ప్రాంతాలకు నుండి హిజ్రాలు కత్తులు,రాడ్లు,తీసుకుని వచ్చి విచక్షణ రహితంగా పల్లవి ఇంటిని చేరుకొని దాడికి తెగబడ్డారు,దీంతో ఆ ప్రాంతమం తా ఒక్కసారిగా ఉద్రిక్తత చోటుచేసుకుంది.పుట్టినరోజు వేడుకలు జరుపుకుం టున్న హిజ్రా పల్లవి దాడి చేశారని ఆమె ఆరోపిచారు.ఈ ఘటనకు హిజ్రాల గ్రూపుల మధ్య విభేధాలు ఆధిపత్యం పోరు వల్లనే జరిగినట్లు తెలిసింది,గత కొంతకాలంగా ధర్మవరం పులివెందుల పుట్టపర్తి కి చెందిన హిజ్రాల గ్రూపుల మధ్య విభేధాలు ఆధిపత్య పోరు కొనసాగుతోందని తెలుస్తోంది,ఇదే విషయమై గత ఏడాది క్రితం హిజ్రా పల్లవి గ్రూపు సభ్యులు పుట్టపర్తి ఆర్బన్ పోలీస్ స్టేషన్‌లో ధర్మవరం చెందిన హాసిని గ్రూపు సభ్యులపై ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.ఈ దాడుల విషయం తెలిసిన వెంటనే పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలిచారు.పల్లవి గ్రూపు సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కొండారెడ్డి తెలిపారు.

# వైభవంగా సత్యసాయి భక్తుల గ్రామోత్సవం

పుట్టపర్తి రూరల్ జులై 05 ప్రభాతవార్త

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి పుర వీధులు సాయి నామంతో మారుమ్రోగాయి.శుక్రవారం సంగారెడ్డి జిల్లాకు చెందిన సత్యసాయి భక్తులు పవిత్ర పర్తియాత్రగా పుట్టపర్తికి విచ్చేసారు.వారి రెండు రోజుల పర్తి యాత్రలో భాగంగా సాయి కుల్వంత్ సభా మండపంలో సంగీత కార్యక్రమాలు నిర్వహించారు.సాయంత్రం పుట్టపర్తి ప్రధాన రహదారులలో సత్యసాయి రథాన్ని ఊరేగింపుగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సేవాదళ్ సభ్యులు సాయి భక్తి గీతాలను ఆలసిస్తు,బోనాలను తలపై ఎత్తుకొని,పోతురాజు వేషధారణలో చూపరులను ఆకట్టుకున్నారు.డప్పువాయిద్యాలు,వేదమంత్రోచ్చరనల మధ్య గ్రామోత్సవం వైభంగా సాగింది.ఈ కార్యక్రమంలో వందాలది మంది సంగారెడ్డి జిల్లా సాయిభక్తులు,కళాకారులు,పిల్లలు,సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు.

